క్లుప్తంగా

ఎస్‌ఐగా నాగార్జున



వి.ఆర్.పురం : వీఆర్ పురం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కె.వి.నాగార్జున నియమితులైయ్యారు. ఇక్కడ గతంలో ఎస్ఐగా పనిచేసిన దుర్గాప్రసాద్‌కు సీఐగా పదోన్నతి రావడంతో ఆయన బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి కూనవరం ఎస్ఐ బి.వెంకట్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా దేవీపట్నం ఎస్ఐగా పనిచేస్తున్న నాగార్జున బదిలీపై వీఆర్ పురం ఎస్ఐగా నియమించబడ్డారు. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది సహకారంతో మండలంలో శాతిభద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహిస్తానని ఆయన చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, నాయకులు ఎం.గంగులు, బి.సత్యనారాయణ, సీహెచ్.బాలు, ఎం.నరేష్ తదితరులు ఎస్ఐ నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

భారీ అన్నసమారాధన



అన్నదానం పాల్గొన్న భక్తులు

రాజవొమ్మంగి: స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో జరిగిన గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం భారీ అన్నదానం జరిగింది. సర్పంచ్ గొల్లపూడి రమణి, మాజీ సర్పంచ్ అప్పారావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు సేవలందించారు. స్థానిక షిరిడీ సాయిబాబావారి ఆలయం వద్ద ఆలయ కమిటి ఆధ్వర్యంలో భారీ అన్నదానం జరిగింది. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించినట్టు ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు.

కోళ్ల పెంపకంతో ఆర్థిక లాభాలు



దొర్రగుడలో కోళ్ల ఫారంను పరిశీలిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

డుంబ్రిగుడ: రైతులు కోళ్ల పెంపకంతోనే ఆర్థిక భరోసా ఉంటుందని పశుసంవర్థక శాఖ వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. మండలంలోని గుంటసీమ పంచాయతీ దొర్రగుడ గ్రామంలో రైతు పెంచుతున్న నాటు కోళ్ల ఫారంను ఆమె సందర్శించి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కోళ్ల పెంపకానికి సంబంధించి సూచనలు, సలహాలపై తమను సంప్రదించాలని సూచించారు. మందులను అందజేశారు. పశుసంవర్థక శాఖ సుంకరమెట్ట వైద్యాధికారి శీనయ్య, సిబ్బంది త్రినాథ్, అనంతరావు, బాలు పాల్గొన్నారు.

వినికిడి యంత్రం అందజేత



కనకరాజుకు వినికిడి యంత్రాన్ని అందజేస్తున్న శివప్రసాద్

కొయ్యూరు: చింతలపూడికి చెందిన ధన్యంరాజు లలితదేవికి నేను సైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ వినికిడి యంత్రాన్ని గురువారం అందజేశారు. ఆమెకు బదులుగా ఆమె తండ్రి కనకరాజు ఆ యంత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ లలితదేవి వినికిడి సమస్యతో బాధపడుతున్నట్టు ఎంపీ మాధవి తెలుసుకున్నారన్నారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించి వినికిడి యంత్రాన్ని అందజేయాలని సూచించినట్టు తెలిపారు. దీంతో ఆయన గురువారం రూ.22వేల విలువ చేసే యంత్రాన్ని కనకరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా కనకరాజు ఎంపీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు నాయుడు, సత్తిబాబు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమాంబ ఉత్సవం

కశింకోట: కశింకోటలోని గవరపేటలో గురువారం దుర్గమాంబ ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని వెండి ఆభరణాలు, గజమాలతో అందంగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తొలి పూజలు నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు జరిపారు. మేళతాళాలు, వేదమంత్రోచ్ఛరణలతో ఘన స్వాగతం పలికారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు
- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు
- తరలివచ్చిన గ్రామస్తులు



కొయ్యూరులో రోగిని పరీక్షిస్తున్న వైద్యులు

పాడేరు రూరల్: పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు అన్నారు. మండలంలోని ఐనాడ పంచాయతీలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, జి.మాడుగుల జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి హాజరయ్యారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇంటింటికీ వైద్య సేవలందించడం చరిత్రాత్మకమన్నారు. గ్రామాల్లోనే వైద్య శిబిరాలు నిర్వహించి కార్పొరేట్ వైద్యం అందిస్తోందని, ఈ అవకాశాన్ని గిరిజనులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో సుమారు 18 గ్రామాల గిరిజనులు హాజరై వైద్య చికిత్సలు పొందారు. ఉచితంగా మందులను అందజేశారు. సర్పంచ్ భీమలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఎర్రయమ్మ, జి.మాడుగుల మాజీ ఎంపీపీ ఎం. వెంకటగంగరాజు, నాయకులు సింహాచలం, రాంబాబు, ఈశ్వర్‌రావు, గంగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని కోల్లాపుట్టు పంచాయతీ బూసిపుట్టులో వైద్యాధికారి కరుణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 300 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఏఎన్ఎంలు రూప,కుమారి ,ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని కొత్తవలస బాలుర పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు పరిశీలించారు. మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, ఎంపీడీవో శ్రీహర్షత్, సర్పంచ్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



ఐనాడలో స్టాల్‌ను పరిశీలిస్తున్న ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి

పెదబయలు: మండలంలోని కిముడుపల్లి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ఆవరణలో నిర్వహించిన జేఏసీ శిబిరంలో సుమారు 520 మందికి జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ టి.విశ్వేశ్వరనాయుడు వైద్య పరీక్షలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తోందన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ డా. కె.కృష్ణారావు, ఎంసీడీవో ఎల్.పూర్ణయ్య, వైద్యులు నిఖిల్, కిరణ్‌కుమార్, ఎంఈవో పుష్ప, వైస్ ఎంపీపీ రాజుబాబు, సీడీపీవో రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని సొలభం సచివాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, సర్పంచ్ ఐ.హనుమంతరావు గురువారం ప్రారంభించారు. శిబిరంలో 432 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహర స్టాల్ ఆకట్టుకుంది. ఎంపీటీసీలు జి.సన్యాసిదొర, కె.చిన్నారావు, సర్పంచ్‌లు రామకృష్ణ, ఎస్.కొండబాబు, సీడీపీవో సువర్ణమ్మ, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శశికాంత్, డాక్టర్ రోషిణి మేరీ, సోందొర, రవికుమార్, రవిచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



డుంబ్రిగుడలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కొయ్యూరు: స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాల ఆవరణలో నిర్వహించిన జేఏసీ శిబిరంలో సుమారు 410 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. ఎంపీపీ బడుగు రమేష్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి బాబులు, మండల కన్వీనర్ సుధాకర్, ఎంపీడీవో లాలం సీతయ్య, ఎంఈవో ఎల్.రాంబాబు, వైద్యులు సంపత్‌బాబు, జయప్రకాష్, నాగశ్వేత, సృజన, సీహెచ్‌వో ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శులు నాయుడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలో కుడుమసారిలో గురువారం నిర్వహించిన జేఏసీ శిబిరంలో 583 మందికి వైద్య పరీక్షలు చేశారు.డీఈ రాజ్‌కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో రమణి, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, సర్పంచ్ బి.కాంతమ్మ, ఎంపీటీసీ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని దుశ్చర్తిలో నిర్వహించిన జేఏసీ శిబిరంలో 437 మందికి వైద్యపరీక్షలు చేశారు. వైద్యాధికారులు షమా, నాగప్రత్యూష, సర్పంచ్ నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని అమీనాబాద్‌కాలనీలో డాక్టర్ సేవ సుజి ఆధ్వర్యంలో నిర్వహించిన జేఏసీ శిబిరంలో 252 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ కె.వెంకటలక్ష్మి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, వైద్యులు రవీంద్ర, డాక్టర్ సుజి, ఆప్తాలమిక్ అసిస్టెంట్ నానాజీ, నాయకుడు జాన్‌బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, ఎంపీహెచ్‌ఈఓ. లక్ష్మణరావు, హెచ్వీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సూరంపాలెంలో నిర్వహించిన జేఏసీ శిబిరంలో 174 మందికి వైద్యపరీక్షలు చేశారు.



కొత్తవలసలో శిబిరాన్ని సందర్శించిన ఎంపీపీ నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు

ఎటపాక: మండలంలోని రాయనపేట సచివాలయ పరిధిలో కె.ఎస్.పురంలో నిర్వహించిన జేఏసీ శిబిరాన్ని ఎంపీటీసీ వెంకటరమణ, సర్పంచ్ అలివేలు ప్రారంభించారు. శిబిరంలో 421 మందికి వైద్య పరీక్షలు చేశారు. జనరల్ సర్జన్ విజయ మనోహర్, డాక్టర్లు ప్రశాంతి, దేవినాగు, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని దామనపల్లిలో నిర్వహించిన జేఏసీ శిబిరంలో వైద్యాధికారులు అపూర్వ, ముర్తజావలి, వైద్యులు హిమకర్, కీర్తివర్మ తదితరులు వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ కుంజం మురళీ, తహసీల్దార్ సత్యనారాయణ, నాయకులు బాబ్జి , మురళీకృష్ణ, రామసీత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని కోట గ్రామ సచివాలయం వద్ద వైద్యాధికారి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన జేఏసీ శిబిరంలో 376 మందికి వైద్యపరీక్షలు చేశారు. పంచాయతీ కార్యదర్శి లోవరాజు, తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, డీటీ సుధాకరరావు, ఈఓపీఆర్‌డీ డి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సొలభంలోని శిబిరంలో జగనన్న సురక్ష కార్డులను అందజేస్తున్న సర్పంచ్ హనుమంతరావు

వీఆర్ పురం: మండలంలోని వడ్డిగూడెంలో వైద్యాధికారులు వంశీ, ఝాన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఏసీ శిబిరంలో 306 మందికి వైద్యపరీక్షలు చేశారు. మండల పార్టీ కన్వీనర్ ఎం.సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బి.సత్యనారాయణ, సర్పంచ్ నరసమ్మ, వైస్ ఎంపీపీ భవాని, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ ఫణేంద్ర, ఈవోపీఆర్‌డీ వెంకటేష్ , ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ గాంధీబాబు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిషన్ సభ్యుడు బాలు, గౌతమ్, ఉప సర్పంచ్ శ్రీను, ఎంపీటీసీ విజయలక్ష్మీ, వెలుగు ఏపీఎం కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని చినార్కూరులో నిర్వహించి జేఏసీ శిబిరంలో 254 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, సర్పంచ్ అభిరామ, మేరుకులం డైరెక్టర్ గంగాధర్, వైద్యాధికారులు శ్రీనివాసమూర్తి, సునీల్, విజ్ఞ తదితరులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.



కూనవరంలో ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న, ప్రజాప్రతినిధులు ,నాయకులు



వడ్డిగూడెం జగనన్న సురక్ష శిబిరంలో రోగులను పరిశీలిస్తున్న డాక్టర్లు



ఎటపాకలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



కుడుమసారిలో గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



కిముడుపల్లిలో విద్యార్థులను పరీక్షిస్తున్న, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు



దుశ్చర్తిలోని శిబిరాలను పరీక్షిస్తున్న, వైద్యాధికారి షమా



అమీనాబాద్‌లో శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మరియు వైద్యుల బృందం



దామనపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మురళీ తదితరులు



కోట గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

శివారు గ్రామాల్లోనూ అభివృద్ధి



మొల్లేరులో స్థానికులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



జర్రకొండలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, చిత్రంలో ఎంపీపీ రాజుబాబు

- కాలినడకన కొండలు, గెడ్డలు దాటి శివారు గ్రామాల్లో ఎమ్మెల్యే పాల్గుణ పర్యటన
- గ్రామస్తుల ఘన స్వాగతం

హుకుంపేట: మన్యంలోని శివారు గ్రామాల్లోనూ శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని జర్రకొండ పంచాయతీలో సీసయిపనుకు, గేదేలపాడు, బురదగుమ్మి, పీసుమణుకు, బంగారుబుడి తదితర గ్రామాల్లో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గుణ కొండలు, గెడ్డలు దాటుకుంటూ కాలినడకన చేరారు. ఆయా గ్రామాల్లో సుమారు 490 గడపలను సందర్శించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగనన్న ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేశారన్నారు. జర్రకొండ, గేదేలపాడు రోడ్డు నిర్మాణాలకు రూ.5కోట్లు వెచ్చించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీటి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ కూడా రాజుబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సింహాచలం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొండలరావు,స్థానిక సర్పంచ్ చిట్టిబాబు, నాయకులు భూషణ్, కోటిబాబు,దర్మయ్యదొర, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం

గంగవరం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. గంగవరం మండలం మొల్లేరులో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు గ్రామంలో సుమారు 256 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తోంన్నారు. మొల్లేరు గ్రామంలో పలు సమస్యలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు , జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీలు రామతులసి, గంగాదేవి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కనకలక్ష్మి , కో-అప్షన్ సభ్యుడు ప్రభాకర్, మొల్లేరు సొసైటీ చైర్‌పర్సన్ తిరుపతిరావు, అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి ఏడుకొండలు, డైరెక్టర్లు సిద్దార్థ, ప్రసాద్, మండల కన్వీనర్ అప్పలరాజు, సర్పంచ్‌లు లక్ష్మి, శివ, కామరాజు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణప్రసాద్‌కు ఏబీఎంగా పదోన్నతి

గంగవరం : ఏలేశ్వరం ఎల్ఐసీ శాటిలైట్ బ్రాంచి ఏఏఓ కృష్ణప్రసాద్‌కు ఏబీఎంగా పదోన్నతి లభించడం పట్ల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్లు హర్షం వ్యక్తం చేశారు. ఏలేశ్వరం ఎస్ఓలో రెండేళ్లగా కృష్ణప్రసాద్ ఏఏవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఏబీఎంగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించడంపై గంగవరం, అడ్డతీగల , వై.రామవరం, రాజవొమ్మంగి మండలాల ఏజెంట్లు ఆయనకు అభినందనలు తెలిపారు. యూనియన్ నాయకులు నూకరాజు, రాజా, నాగేశ్వరరావు, వెంకన్నదొర, అప్పారావు, ఎర్రినాయుడు, రామ్మూర్తి, ప్రసాద్, సోమినాయుడు, సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



డి.గొందూరులో బోరు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు



సాగనిపుట్టులో రోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు

పాడేరు రూరల్ : మండలంలోని డి.గొందూరు పంచాయతీ కేంద్రంలో తాగునీటి సదుపాయం కోసం అరకు ఎంపీ గొడ్డేటి మాధవి నియోజకవర్గ నిధులతో బోరు నిర్మాణం కోసం పంచాయతీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు గురువారం శంకుస్థాపన చేశారు. తాగునీటి బోరు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కించూరు, బడిమెల పంచాయతీ సర్పంచ్‌లు వంతాల రాంబాబు, సోమెలి లక్ష్మణ్‌రావు, వార్డు సభ్యులు రాజేంద్రప్రసాద్, గ్రామ పెద్దలు నారాయణ, శివబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని కుమడ పంచాయతీ మద్దులబంధ నుంచి సాగనిపుట్టు వరకు రెండు కిలోమీటర్లు తారురోడ్డు పనులకు గురువారం వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, నాయకులు జగబందు తదితరులు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించడమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. నాయకులు మత్స్యలింగం, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యభద్రతపై అవగాహన అవసరం

పెదబయలు: మండలంలోని వనభంగి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 130 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇర్విన్ రెమిడీస్ హైదరాబాద్ వారి సహకారంతో జిల్లా వైద్య సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇర్విన్ రెమిడీస్ సంస్థ వ్యవస్థాపకులు కె.ఎస్.వి.ఆర్. మూర్తి, వై.ఉమా మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తమ సంస్థ ద్వారా సేవలందించడానికి భాగస్వాములు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వైద్య శిబిరాలు ఏర్పా టు చేసి ఉచితంగా వైద్యసేవలతో పాటు మందులు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యభద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వైద్యాధికారి బషీర్, టెక్నికల్ సిబ్బంది రెడ్ క్రాస్ సభ్యులు జయ లక్ష్మీ, సూర్యారావు, జిల్లా కో-ఆర్డినేటర్ లోహితాస్, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.



వనభంగిలో మందులు అందజేస్తున్న వైద్యాధికారులు

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

అడ్డతీగల: మండలంలోని తిమ్మాపురంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన నాలుగు కుటుంబాలకు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు బుధవారం రాత్రి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఎల్లవరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ మేరకు చెక్కులను అందజేశారు. అడ్డతీగల మండలం తిమ్మాపురంలో ఇటీవల అగ్నిప్రమాదం జరగ్గా నాలుగిళ్లు దగ్ధమయ్యాయి. బాధితుల్లో నూకాలమ్మతో పాటు మరో మూడు కుటుంబాలు అగ్నిప్రమాదం వల్ల సర్వం కోల్పోయారు. ఈ విషయాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నూకాలమ్మ కుటుంబానికి రూ.2 లక్షలు మిగతా మూడు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు చొప్పున సాయాన్ని విడుదల చేసినట్లు తెలిపారు.బాధితులకు ఆయా చెక్కులను ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అందజేశారు. వైస్ ఎంపీపీ కె.వి.వి. సత్యనారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గంగా తదితరులు పాల్గొన్నారు.